# నమస్తే ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 215 | పేజీలు: 4 | వెల: రూ.4/- | గురువారం 2 ఏప్రిల్ 2026 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## త్రివేండ్రం కమ్యూనిస్టు..
# ఢిల్లీ కమ్యూనలిస్టు



### కేరళ సీఎం విజయన్, ప్రధాని మోదీపై సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజం

### వారిద్దరినీ ఓడిస్తేనే కేరళకు మంచి రోజులు

### కేరళలో రేవంత్ ఎన్నికల ప్రచారం

### సీఎంవ్యాఖ్యలను తప్పుబట్టిన కూనంనేని

**త్రివేంద్రం, ఏప్రిల్ 1 (నమస్తే ఉదయం)**

కేరళలో లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్డీఎఫ్)కు ఓటు వేస్తే బీజేపీకి వేసినట్టేనని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఢిల్లీ కమ్యూనలిస్టు ప్రధాని నరేంద్ర మోదీ, తివేంద్రం కమ్యూనిస్టు ముఖ్యమంత్రి పినరయి విజయన్‌ను ఓడగొడితేనే కేరళకు మంచి రోజులు వస్తాయన్నారు. మోదీ-- విజయన్‌లవి విభిన్న భావజాలాలైనా, భావాలొక్కటేనని, ఎల్డీఎఫ్-- బీజేపీ మధ్య ఒప్పందాలు ఉన్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్‌గా ఉన్న రేవంత్ రెడ్డి కేరళలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. త్రివేంద్రం, నేమం, భరతన్నూర్, అలెప్పీ, కాయకుళం నియోజకవర్గాల్లో రోడ్‌షోలు, కార్నర్ మీటింగ్‌లలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ కేరళ సీఎం పినరయి విజయన్‌ను ప్రధాని మోదీతో పోల్చారు. ప్రధాని మోదీకి, కేరళ సీఎం విజయన్‌కు తేడా ఏమీ లేదని, విజయన్ ద్వారా కేరళ భవిష్యత్తును

..మిగతా 2లో




## నేటి నుంచి
# భూభారతి అమలు

### ఐదు మండలాల్లో ప్రయోగాత్మకం

### అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, ఏప్రిల్ 1 (నమస్తే ఉదయం)**

తెలంగాణలో భూ వివాదాలకు ప్రభుత్వం చెక్ పెట్టనుంది . ఏప్రిల్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి సేవలు అమలు చేయనుంది. ప్రయోగాత్మకంగా 5 మండలాల్లో పోర్టల్ ప్రారంభం కానుంది. ఖమ్మం జిల్లా కూసుమంచి, భద్రాద్రి జిల్లా అశ్వరావుపేట, రంగారెడ్డి జిల్లా ఆమన్ గల్, సంగారెడ్డి జిల్లా వట్ పల్లి,నారాయణపేట జిల్లా కోస్గి మండలాల్లో భూభారతి అమలు సేవలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు పోర్టల్ ప్రారంభంపై బుధవారం అధికారులతో మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా భూభారతితో భూవివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ ఐదు మండలాల్లో వచ్చే ఫలితాలను బట్టి అవసరమైన మార్పులు చేసి, రెండో దశలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని చెప్పారు. ఎన్నికల హామీ మేరకు భూభారతి చట్టాన్ని తెచ్చామని, వ్యవసాయ భూముల క్రయవిక్రయాల సమయంలో సర్వే మ్యాపును జతపరిచే నిబంధనను కూడా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఐదు మండలాల్లో ప్రతీ సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలోనే భూధార్ నంబర్‌ను కేటాయించనున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. ఇప్పటికే నక్ష లేని ఐదు గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేసి, భూధార్ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఒక్క క్లిక్‌తో రైతుల భూములకు సంబంధించిన పూర్తి సమాచారం లభించేలా పోర్టల్‌ను రూపొందించామని, ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నంబర్ ద్వారా లాగిన్ అయ్యి వివరాలు పొందవచ్చని చెప్పారు.

## రేషన్ కార్డుల తొలగింపు
# దుర్మార్గపు చర్య

### 5లక్షలు ఇచ్చామని చెప్పి 15లక్షలు తొలగించే కుట్ర

### ప్రభుత్వ తీరుపై మండిపడ్డ జాగృతి అధ్యక్షురాలు కవిత

**హైదరాబాద్, ఏప్రిల్ 1 (నమస్తే ఉదయం)**



రాష్ట్రంలో పేదలను రేవంత్ రెడ్డి సర్కార్ వేధిస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. రేషన్ కార్డుల విషయంలో పేదలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. రేషన్ కార్డుల ఏరివేత అనే దుర్మార్గపు చర్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేయాలని కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై కవిత సీరియస్ అయ్యారు. పేదలకు అన్యాయం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆగ్రహించారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేదని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని కవిత విమర్శించారు. 5 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పుకుంటూ.. మరోవైపు 15 లక్షల కార్డులు తొలగించే ప్రయత్నం జరుగుతోందని సంచలన ఆరోపణలు

..మిగతా 2లో

# మీ సేవ కేంద్రాల్లో సర్వీసు ధరలు పెంపు

### జీవో జారీ చేసిన ప్రభుత్వం

### మీ సేవలో అన్ని సర్వీసులపై దాదాపు 50 శాతం ధరల పెంపు

### ఆదాయ, కుల, స్థానికత వంటి సర్టిఫికెట్ల జారీకి రూ.80 రుసుం

### జనన ధ్రువీకరణపత్రం ప్రింట్ ఇవ్వడానికి రూ.62 రుసుం




**హైదరాబాద్, ఏప్రిల్ 1 (నమస్తే ఉదయం)**


మీ సేవ కేంద్రాల్లో సర్వీసు ధరలు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అన్ని సేవలపై దాదాపు 50 శాతం ధరలు పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు జీవోను జారీ చేసింది. ఇకపై ఆదాయ, కుల, స్థానికత వంటి సర్టిఫికెట్ల జారీకి రూ.80 రుసుము వసూలు చేయనుంది. జనన ధ్రువీకరణపత్రం ప్రింట్ ఇవ్వడానికి రూ.62 రుసుము చెల్లించాల్సి ఉంటుంది. ప్రభుత్వం సర్వీసుల ప్రాముఖ్యతను ఆధారంగా తీసుకుని వాటిని వివిధ కేటగిరీలుగా విభజించింది. గతంలో రూ. 35 నుంచి

..మిగతా 2లో

## ప్రధాని మోదీ అధ్యక్షతన
# సీసీఎస్ సమావేశం

### యుద్ధం తీవ్రతరమవుతున్న నేపథ్యంలో ఇంధన సరఫరాలు, ఎరువుల లభ్యత, భారతీయుల భద్రత వంటి కీలక అంశాలపై చర్చ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1 (నమస్తే ఉదయం)**



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన భద్రతా వ్యవహారాల కేబినెట్ (సీసీఎస్) సమావేశం జరిగింది. ఈ భేటీలో ప్రధాని మోదీతో పాటు రక్షణ మంత్రి రాజనాథ్ సింగ్,హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌లు పాల్గొన్నారు. ఇరాన్‌పై అమెరికా యుద్ధం తీవ్రతరమవుతున్న నేపథ్యంలో ఇంధన సరఫరాలు, ఎరువుల లభ్యత, భారతీయుల భద్రత వంటి కీలక అంశాలపై చర్చ జరిగింది. ఫిబ్రవరి 28న అమెరికా--ఇజ్రాయెల్ దాడుల అనంతరం ఇరాన్‌లో యుద్ధం ప్రారంభమైంది. అప్పటి నుంచి పశ్చిమ ఆసియా ప్రాంతంలో పరిస్థితులు మరింత క్లిష్టంగా మారాయి. ఈ నేపథ్యంలో కేంద్రం మూడోసారి సీసీఎస్ సమావేశం నిర్వహించింది. గత సమావేశాల్లో అంతర్జాతీయ పరిస్థితులు, ఇంధన సరఫరాలపై తీసుకున్న చర్యలను సమీక్షించారు. ప్రభుత్వం తెలిపిన ప్రకారం దేశానికి ప్రస్తుతం 60 రోజుల క్రూడ్ ఆయిల్ నిల్వలు ఉన్నాయి. మొత్తం నిల్వ సామర్థ్యం 74 రోజులు. పెట్రోల్, డీజిల్ ధరల్లో ఎటువంటి పెరుగుదల లేదు. ఎల్‌పీజీ ధరలు కూడా పెంచలేదు. ఈ ఏడాది ఖరీఫ్ కోసం తగినంత విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు. వ్యవసాయ ఇన్‌పుట్స్‌లో ఎటువంటి కొరత లేదని హామీ

..మిగతా 2లో



## రూ.100 కోట్ల ప్రభుత్వ భూమికి విముక్తి

### శాస్త్రిపురంలో అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన హైడ్రా

### ఆటస్థలం కోసం కేటాయించిన రూ.100 కోట్ల భూమికి విముక్తి

### నిర్మాణంలో ఉన్న ఐదు భవనాలు నేలమట్టం

### ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామన్న అధికారులు

**హైదరాబాద్, ఏప్రిల్ 1 (నమస్తే ఉదయం)**

హైదరాబాద్‌లో ప్రభుత్వ భూముల పరిరక్షణకు ఏర్పాటు చేసిన 'హైడ్రా' మరో భారీ ఆపరేషన్ చేపట్టింది. రాజేంద్రనగర్ మండలం శాస్త్రిపురంలో ఆటస్థలం కోసం కేటాయించిన ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన ఐదు భవనాలను

..మిగతా 2లో




## జీఎస్టీ వసూళ్లలో
# సరికొత్త రికార్డు

### తొలిసారి రూ. 2 లక్షల కోట్లు దాటిన ఆదాయం!

2

## మహనీయుల జయంతోత్సవాలకు పలువురికి

# ఆహ్వానం తెలిపిన ఉత్సవ కమిటీ సభ్యులు



**రాజేంద్రనగర్,ఏప్రిల్01 (నమస్తే ఉదయం)**

రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని సర్కిల్ పరిధిలో ప్రతి ఏడాది నిర్వహించే బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల జయంతి ఉత్సవాలను ఈ ఏడాది సైతం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఉత్సవాల కమిటీ సభ్యులు తెలిపారు.ఈ మేరకు పలువురు ప్రముఖులకు ఆహ్వానం అందించి ఆహ్వానించినట్లు వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి ఏడాది జయంతి ఉత్సవాలను మహనీయులను గుర్తు చేసుకుంటూ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.వారు దేశానికి,ప్రజలకు అందించిన సేవలు నేటికీ ఆదర్శనీయమని కొనియాడారు.అలాంటి మహనీయుల జయంతి ఉత్సవాలను రాజేంద్రనగర్ సర్కిల్లో ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది నిర్వహిస్తున్నామని ఈ మేరకు ప్రజాప్రతినిధులు అధికారులు సహకరించాలని కోరారు.బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఈ నెల 5వ తేదీన,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఈనెల 14వ తేదీన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.బుధవారం స్థానిక తహసిల్దార్ బొమ్మ రాములు,సబ్ రిజిస్టర్ అరవింద్,బిజెపి నాయకులు వై శ్రీధర్,కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బాలరాజు తదితరులను కలిసి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఉత్సాల కమిటీ చైర్మన్ దాసరి రమేష్,నందిగామ నరసింహ,ఎడ్లకాడి సూర్యం,జీవన్ దాస్,శ్రీనివాస్,పంబల రాజు,పత్యారా నరసింహ,గుడిసె యాదయ్య,మంత్రి చంద్రశేఖర్,గొడుగు సంజీవ, డేవిడ్,దయానంద్,మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# బుద్వేల్ ఈస్టర్ హిల్స్‌ను క్రైస్తవులకు కేటాయించాలి







**రాజేంద్రనగర్,ఏప్రిల్01(నమస్తే ఉదయం)**

బుద్వేల్ ఈస్టర్ హిల్స్ ప్రాంతాన్ని క్రైస్తవుల ప్రార్థనల కోసం వదిలిపెట్టాలని లేని పక్షంలో ఎంతటి పోరాటానికైన వెనుకాడేది లేదని మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం హెచ్చరించారు.బుధవారం ఆయన బుద్వేల్ ఈస్టర్ హిల్స్ ప్రాంతాన్ని సందర్శించారు. తాను పుట్టి పెరిగింది బుద్వేల్ లోనే అని తన చిన్న తనం నుంచి క్రైస్తవులు ఈస్టర్ పండుగ రోజు ఈ ప్రాంతంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తు వస్తున్నారని గుర్తు చేశారు.ఈ మధ్య కాలంలో ప్రతి ఆదివారం ప్రార్థనలు జరుగుతున్నాయన్నారు.వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు.ఈ భూములు మావని,మేమిస్తేనే వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పడిందని గుర్తు చేశారు.విశ్వవిద్యాలయం భూములలో ఐదు దేవాలయాలు ఉన్నాయని,ఒక మసీదు ఉందన్నారు.వాటికి లేని అడ్డంకులు క్రైస్తవులు ప్రార్థనలు చేసుకునే ఈస్టర్ హిల్స్ కు ఎందుకు అని ప్రశ్నించారు.ఈ విషయమై వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య,రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్,లతో ఆయన ఫోన్ లో మాట్లాడారు.ఈస్టర్ హిల్స్ వద్ద గేటు పెట్టకుండ చూడాలన్నారు.అనంతరం ఆయన స్థానికులతో కలసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి .ప్రకాశ్ గౌడ్ ను కలసి ఈస్టర్ హిల్స్ పరిరక్షణ కోసం సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ కూడా వైస్ చాన్సలర్ జానయ్య కు ఫోన్ చేసి గేటు పెట్టవద్దని సూచించారు.

**స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కలసిన క్రైస్తవులు, వివిధ పార్టీల నాయకులు..**

50సంవత్సరాలుగా బుద్వేల్ ఈస్టర్ హిల్స్ వద్ద క్రైస్తవులు ఈస్టర్ ఆరాధనలు జరుపుతు వస్తున్నారని,అక్కడ వెయ్యి గజాల స్థలాన్ని క్రైస్తవుల కోసం కేటాయించేటట్లు చొరవ తీసుకోవాలని బుద్వేల్ పరిసర బస్తీల ప్రజలు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కలసి విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు ఫహీమ్ ఖురేషి సూచన మేరకు బుద్వేల్ కు చెందిన ప్రజలు రాజేంద్రనగర్ డీసీపీని కలిసి తమకు సహకరించాలని కోరారు. బుధవారం ప్రజా ప్రతినిధులను కలసి ఈస్టర్ హిల్స్ పరిరక్షణ కోసం పనిచేసిన వారిలో బుద్వేల్ కు చెందిన కెఎన్ దేవదాసు,రెవరెండ్ జైలు,రెవరెండ్ సుకుమార్,వివిధ పార్టీల నాయకులు మహ్మద్ ముర్తుజా అలీ,వీపీ లలిత్,వనం నర్సింహ్మ మాదిగ, పి.జీవన్ దాస్,పలుగుచెరువు మహేశ్,రగడంపల్లి శ్రావణ్,కోరని ప్రసాద్,కెఎస్ దయానంద్,నందిగామ నర్సింహ,అనుమూల జాన్ పాల్,కోరని వరప్రసాద్, జాన్ ప్రవీణ్,కెఎన్ నవీన్,జి ప్రశాంత్,జేమ్స్,కె.శంకర్ రావు,బండ్లగూడెం ప్రసాద్,రాజేంద్రనగర్ పాస్టర్స్ పెలోషిప్ గవర్నింగ్ బాడీ సభ్యులు రెవరెండ్ కె. సుందర్ పాల్,పెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్,ప్రధాన కార్యదర్శి పాస్టర్ ప్రణీత్ బాబు,కోశాధికారి పాస్టర్ బట్టు శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాని మోదీ అధ్యక్షతన

# సీసీఎస్ సమావేశం

**మొదటి పేజీ తరువాయి...**

ఇచ్చారు. అంతర్జాతీయ ధరలు పెరిగినా, దేశీయ విమాన ప్రయాణ ఖర్చులు పెరగకుండా ప్రభుత్వం నియంత్రణ చర్యలు తీసుకుంది. గల్ఫ్ ప్రాంతం నుంచి ఇప్పటివరకు 5.98 లక్షల మంది భారతీయులు తిరిగి వచ్చారు. ప్రస్తుతం 485 మంది భారతీయ నావికులు పర్షియన్ గల్ఫ్‌లో ఉన్నారు. వారందరూ సురక్షితంగా ఉన్నారని ఓడరేవులు, షిప్పింగ్ మంత్రిత్వ శాఖ తెలిపింది. గల్ఫ్ ప్రాంతంలో చదువుతున్న భారతీయ విద్యార్థుల విద్యా సంవత్సరం అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వం ప్రకటించింది. ఇరాన్‌పై అమెరికా యుద్ధ ప్రభావం దేశంపై నేరుగా పడకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంటోంది. ఇంధన నిల్వలు, ఎరువుల లభ్యత, విద్యార్థుల భద్రత వంటి అంశాలను సమగ్రంగా సమీక్షించడం ద్వారా ప్రజలకు నమ్మకం కల్పించడానికి ప్రయత్నిస్తోంది.

## రేషన్ కార్డుల తొలగింపు

# దుర్మార్గపు చర్య

**మొదటి పేజీ తరువాయి...**

చేశారు. ఐటీ రిటర్న్ ఫైల్ చేయడం, ప్రైవేట్ ఉద్యోగాలు చేయడం వంటి కారణాలతో కార్డులు తీసేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు ఉపయోగపడే రేషన్ కార్డుల విషయంలో ఇలాంటి చర్యలు మానుకోవాలని హితవుపలికారు. కొండగట్టు చలువ పందిళ్ల ప్రమాదంపైనా కవిత స్పందించారు. పనుల్లో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. కొండగట్టు అంజన్న ఆలయంలో చలువ పందిళ్లు కూలి 15 మంది గాయపడడంపై విచారం వ్యక్తం చేశారు. హనుమాన్ చిన్న జయంతి వేడుకల కోసం నాసిరకం పందిళ్లు వేయడంతోనే ప్రమాదం జరిగిందని కవిత ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఉత్సవాల సమయంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆగ్రహించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. గాయపడిన భక్తులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలన్నారు. ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.




## రూ.100 కోట్ల

# ప్రభుత్వ భూమికి విముక్తి

**మొదటి పేజీ తరువాయి...**

కూల్చివేసింది. భారీ భద్రత నడుమ ఈ కూల్చివేత ప్రక్రియను పూర్తిచేశారు. స్వాధీనం చేసుకున్న ఈ భూమి విలువ సుమారు రూ.100 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

వివరాల్లోకి వెళితే... హుడా (హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) ఆమోదించిన 188 ఎకరాల లేఅవుట్‌లో 6,500 చదరపు గజాల స్థలాన్ని ఆటస్థలం కోసం కేటాయించారు. అయితే, కొందరు వ్యక్తులు ఈ భూమిని కబ్జా చేసి, నకిలీ నోటరీ పత్రాలతో ఇతరులకు ప్లాట్లుగా విక్రయించారు. ఈ స్థలంలో నిర్మాణంలో ఉన్న ఐదు +ం3 భవనాలతో పాటు మరో రెండు చిన్న నిర్మాణాలను కూడా హైడ్రా బృందాలు నేలమట్టం చేశాయి. అయితే, మరో రెండు భవనాల్లో కొన్ని కుటుంబాలు నివసిస్తుండటంతో మానవతా దృక్పథంతో వాటిని కూల్చివేయలేదు.

గతంలో జీహెచ్ఎంసీ అధికారులు ఈ కబ్జాదారులకు నోటీసులు జారీ చేసినా వారు పట్టించుకోలేదు. స్థానికుల నుంచి అందిన ఫిర్యాదులతో హైడ్రా, జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, కబ్జాలను నిర్ధారించుకున్న తర్వాత ఈ చర్యలు చేపట్టారు. చెరువులు, పార్కులు, ప్రభుత్వ భూములను కాపాడేందుకు 2024లో తెలంగాణ ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసింది. ఇప్పటివరకు రూ.60,000 కోట్ల విలువైన 1,045 ఎకరాల ప్రభుత్వ భూములు, జలవనరులను తిరిగి స్వాధీనం చేసుకున్నామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. గతేడాది అక్టోబర్‌లో బంజారాహిల్స్‌లో రూ.750 కోట్ల విలువైన ఐదెకరాల ప్రభుత్వ భూమిని కూడా హైడ్రా స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే.



# త్రివేండ్రం కమ్యూనిస్టు.. ఢిల్లీ కమ్యూనలిస్టు

**మొదటి పేజీ తరువాయి...**

అపహరించాలని మోదీ చూస్తున్నారని పేర్కొన్నారు. అందులో భాగంగానే బీజేపీ ఓటు బ్యాంకు విజయన్‌కు బదిలీ అయ్యేలా ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లను కేరళలోకి రానీయకుండా లక్ష్మణ రేఖ గీసింది యూడీఎఫ్ మాత్రమేనని అన్నా రు. కేరళ ప్రజలు బీజేపీ, ఎల్డీఎఫ్‌కు

## మీ సేవ కేంద్రాల్లో

# సర్వీసు ధరలు పెంపు

**మొదటి పేజీ తరువాయి...**

రూ. 45 మధ్య ఉన్న ప్రాథమిక ధృవీకరణ పత్రాల ధరను రూ. 62కు పెంచింది. మేజర్ సర్టిఫికెట్లు, ఇతర దరఖాస్తుల ధరను రూ. 45 నుంచి 60 ఏకంగా రూ. 80కి పెరిగింది. బయోమెట్రిక్, ఫార్మర్ రిజిస్ట్రీ, త్రైమాసిక పన్ను చెల్లింపు, కోర్టు కేసు సమాచార ఈకేవైసీ, ఆర్‌టీఏ డీఎల్ పేమెంట్ తదితరాల వంటి సేవల ధరలు కూడా రూ. 10, 20 నుంచి రూ. 18, 35 వరకు సవరించారు. మీ సేవ మొత్తం మూడు రకాల సేవలను అందిస్తోంది. వాటిలో కేటగిరి- ఏ, కేటగిరి- బీ, టాప్ బిల్ పేమెంట్స్‌గా వర్గీకరించారు.

ఇకపై రెండు, మూడు రోజుల్లోనే : అధికారక నిబంధనల ప్రకారం మీ సేవలో పత్రాలు తీసుకోవాలంటే దరఖాస్తు చేసుకున్న ఏడురోజుల నుంచి 45 రోజుల పాటు వేచి చూడాల్సిందే. కొంతమంది అధికారులు మాత్రం కేవలం రెండు, మూడు రోజుల్లోనే అందిస్తున్నారు. కానీ కొన్ని అనివార్య కారణాలతో కొంతమందికి పత్రాలు అందించడానికి తీవ్ర జాప్యమవుతోంది. దీంతో వారు ఆఫీసుల చుట్టూ తిరగడం, ఓపిక నశించి సిబ్బందితో వాగ్వాదానికి దిగుతున్నారు. ఇకపై ఇలాంటి పరిస్థితి రాకుండా చూసుకుంటే మంచిదని అధికారులు సూచిస్తున్నారు. మీ సేవ సర్వీసుల ధరలు పెంచడం పట్ల ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

**కేటగిరి-ఏలోని సేవలకు రూ. 62 రుసుము చెల్లించాలి. అందులో 3 రకాల సేవలున్నాయి.**

పునఃజారీ ధృవీకరణ పత్రం
ఎన్‌క్యుమ్‌బ్‌రెన్స్ సర్టిఫికెట్
బర్త్ సర్టిఫికెట్ ప్రింట్
కేటగిరి-బీలో ధరలను రూ.80కి పెంచారు.
ఆదాయ ధృవీకరణ పత్రం
కుల ధృవీకరణ పత్రం
నివాస ధృవీకరణ పత్రం
కొత్త రేషన్ కార్డు దరఖాస్తు
రేషన్ కార్డులో సవరణలు
ఓబీసీ ధృవీకరణ పత్రం
జనన, మరణ ధృవీకరణ పత్రాలు
విద్యుత్ కనెక్షన్
ఈడబ్ల్యూఎస్ ధృవీకరణ పత్రం
నాన్ క్రిమిలేయర్ దరఖాస్తు
భూభారతి ఈకేవైసీ ఈబీసీ సర్టిఫికేట్

## జీఎస్టీ వసూళ్లలో

# సరికొత్త రికార్డు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1 (నమస్తే ఉదయం)**




దేశంలో వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు సరికొత్త మైలురాయిని అందుకున్నాయి. 2026 మార్చి నెలలో జీఎస్టీ ఆదాయం తొలిసారిగా రూ. 2 లక్షల కోట్ల మార్కును దాటింది. ఇవాళ విడుదలైన అధికారిక గణాంకాల ప్రకారం మార్చిలో స్థూల జీఎస్టీ వసూళ్లు రూ. 2,00,064 కోట్లుగా నమోదయ్యాయి. గతేడాది ఇదే నెలలో వసూలైన రూ. 1,83,845 కోట్లతో పోలిస్తే ఇది 8.8 శాతం అధికం. దేశీయంగా స్థిరమైన ఆదాయంతో పాటు దిగుమతులపై పన్ను వసూళ్లు గణనీయంగా పెరగడమే ఇందుకు ప్రధాన కారణంగా నిలిచింది.

దిగుమతులపై పన్నుల రాబడి ఏకంగా 17.8 శాతం పెరగగా, దేశీయ లావాదేవీల ద్వారా వచ్చిన ఆదాయం 5.9 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఇక రీఫండ్‌లను సర్దుబాటు చేసిన తర్వాత, నికర జీఎస్టీ వసూళ్లు మార్చిలో రూ. 1,77,990 కోట్లుగా నమోదయ్యాయి. ఇది గతేడాదితో పోలిస్తే 8.2 శాతం ఎక్కువ.


మొత్తం 2025-26 ఆర్థిక సంవత్సరంలోనూ జీఎస్టీ వసూళ్లు సానుకూల వృద్ధిని కనబరిచాయి. ఈ ఏడాది స్థూల వసూళ్లు 8.3 శాతం వృద్ధితో రూ. 22.27 లక్షల కోట్లకు చేరాయి. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో (2024-25) ఇవి రూ. 20.55 లక్షల కోట్లుగా ఉన్నాయి. అంతర్జాతీయంగా ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ, దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్ఠంగా ఉందని ఈ గణాంకాలు సూచిస్తున్నాయి.

భారత ఆర్థిక వ్యవస్థ సుమారు 7 శాతం జీడీపీ వృద్ధితో ముందుకు సాగుతున్న తరుణంలో జీఎస్టీ వసూళ్లు కూడా అదే స్థాయిలో పెరగడం శుభపరిణామమని నిపుణులు విశ్లేషిస్తున్నారు. పెరుగుతున్న వినియోగం, దిగుమతులు, మెరుగైన పన్నుల చెల్లింపుల వ్యవస్థ దీనికి కారణమని వారు అభిప్రాయపడ్డారు. గత 12 నెలలుగా జీఎస్టీ వసూళ్లు వరుసగా రూ. 1.7 లక్షల కోట్ల కంటే పైనే నమోదు కావడం గమనార్హం.

# వాస్క్యులర్ న్యూరో సర్జరీ లో అత్యాధునిక శిక్షణ కార్యక్రమం


**బుద్వేల్, ఏప్రిల్ 1 (నమస్తే ఉదయం)**

రాజేంద్రనగర్ లోని పశువైద్య కళాశాలలో బుధవారం రెనోవా ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూరోలాజికల్ సైన్సెస్ (రిన్స్) ఆధ్వర్యంలో 3వ వాస్క్యులర్ న్యూరో సర్జరీ లో అత్యాధునిక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. న్యూరో సర్జరీ రంగంలో వస్తున్న అత్యాధునిక మార్పులను అందిపుచ్చుకుంటు, శస్త్ర చికిత్సా నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో పాన్ రీసెర్చ్ ఫౌం డేషన్, సెరెబ్రోవాస్క్యులర్ సొసైటీ ఆఫ్ ఇండియా (సీవీఎస్ఐ) సంయుక్తంగా రెండు రోజుల పాటు ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. పీవీ నర్సింహ్మారావు తెలంగాణ రాష్ట్ర పశువైద్య విశ్వవిద్యాలయం సహకారంతో ఈ శిక్షణ కార్యక్రమం జరిగింది. పీవీ నర్సింహ్మారావు తెలంగాణ రాష్ట్ర పశువైద్య విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ ఎం జ్ఞాన ప్రకాశ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరై ప్రసంగిచారు. అతి సూక్ష్మ రక్తనాళాలకు కుట్టు వేయడంలో మెళకువల గురించి మైక్రో వాస్క్యులర్ స్యూచరింగ్ విధానాలు బాగా పనిచేస్తాయన్నారు. జంతు కణజాలం ద్వారా రక్తనాళాల అనుసంధానం గురించి వివరించారు. అత్యాధునిక డిజిటల్ సుమ్యులేటర్ల ద్వారా చికిత్సా పద్ధతుల అభ్యాసం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రిన్స్ సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్, కోర్సు డైరెక్టర్ డాక్టర్ సయ్యద్ అమీర్ బాషా పస్పాలా మాట్లాడుతూ, శస్త్ర చికిత్స ఆవిష్కరణలు, సాంకేతిక నైపుణ్యాభివృద్ధి, బహుళ విభాగాల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడమేనన్నారు. ఈ శిక్షణ లో పాల్గొన్న వారిలో న్యూరో వాస్క్యులర్ నైపుణ్యాలు మరింత బలోపేతం అవుతాయన్నారు. న్యూరో వాస్క్యులర్ శస్త్ర చికిత్స యొక్క భవిష్యత్తును మెరుగుపరచడానికి చేస్తున్న పెట్టుబడి ఈ శిక్షణ కార్యక్రమం అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పీవీ నర్సింహ్మారావు పశువైద్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ఎ శరత్చంద్ర, డీన్ ప్యాకల్టీస్ డాక్టర్ ఉదయ్ కుమార్, సీనీయర్ న్యూరోసర్జన్ డాక్టర్ ఐప్ చెరియన్, రిన్స్ కు చెందిన కోర్సు డైరెక్టర్ డాక్టర్ టీవీ రామక్రిష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.




జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ కార్యక్రమం ప్రారంభిస్తున్న డాక్టర్ ఎం జ్ఞాన ప్రకాష్ తదితరులు... వెటర్నరీ వీసీ డాక్టర్ ఎం జ్ఞాన ప్రకాష్ కు సన్మానం

# పాతబస్తీలో హైడ్రా భారీ ఆపరేషన్



శాస్త్రపురం లో హైడ్రా కూల్చివేతలు...




ఫెన్సింగ్ వేసి బోర్డు ఏర్పాటు చేసిన అధికారులు

## క్రీడామైదానంలో అక్రమ కట్టడాల తొలగింపు

## 5 నిర్మాణదశలో ఉన్న భవనాల కూల్చివేత

## రూ. 100 కోట్ల ఆస్తిని కాపాడిన హైడ్రా

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 1(నమస్తే ఉదయం) :**

పాతబస్తీ మైలర్దేవుపల్లిలో హైడ్రా భారీ ఆపరేషన్ నిర్వహించింది. 6500 గజాల క్రీడమైదానాన్ని కాపాడింది. దీని విలువ రూ. 100 కోట్లవరకు వుంటుందని అంచనా. హెచ్ ఎం డీ ఏ అనుమతి పొందిన లేఔట్లో స్పష్టంగా క్రీడామైదానం అని పేర్కొన్నా ఆక్రమణలకు తెగబడిన వారికి కూల్చివేతలతో బుద్ధి చెప్పింది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం మైలార్దేవుపల్లి విలేజ్ శాస్త్రిపురం కాలనీలో హైడ్రా బుధవారం భారీ ఆపరేషన్ నిర్వహించింది. 188 ఎకరాల హుడా అనుమతి పొందిన లేఔట్లో క్రీడాస్థలం కోసం కేటాయించిన స్థలంలో అక్రమ నిర్మాణాలను హైడ్రా తొలగించింది. జీ ప్లస్ 3 అంతస్తుల నిర్మాణ దశలో ఉన్న భవనాలు ఐదింటిని హైడ్రా తొలగించింది. మరో రెండు సింగిల్ రూమ్ నిర్మాణాలను తొలగించింది. 1800 ల ప్లాట్లకు పైగా ఉన్న ఈ లేఔట్ ప్రకారం 6500 గజాల స్థలాన్ని ప్లే గ్రౌండ్ కోసం కేటాయించారు. క్రీడస్థలానికి కేటాయించిన స్థలం అని తెలిసి కూడా గత 3 సంవత్సరాలుగా నోటరీ మీద స్థానికంగా ఉన్న కబ్జాదారులు ప్లాట్లుగా అమ్మేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారు. జీహెచ్ ఎం సీ గతంలో నోటీసులు కూడా ఇచ్చింది. 2024లో డెమోలిషన్ చేస్తామని స్పీకింగ్ ఆర్డర్లు కూడా జారీ చేసింది. అయినా పట్టించుకోకుండా అక్కడ నిర్మాణాలు జరుగుతున్నాయి. యిదే విషయమై స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. హైడ్రా అధికారులు జీహెచ్ ఎంసీ, రెవెన్యూ అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించింది. లేఔట్ ప్రకారం క్రీడాస్థలం కోసం కేటాయించిందని నిర్ధారణ చేసుకుంది. నిర్మాణాలు చేపట్టవద్దని వెంటనే హైడ్రా హెచ్చరించింది. బుధవారం ఉదయం ఆక్రమణలను హైడ్రా తొలగించింది. 5 నిర్మాణంలో ఉన్న భావనలతో పాటు రెండు చిన్న గదులతో నిర్మించిన వాటిని తొలగించింది. ఇంకో రెండు భవనాల్లో ఇప్పటికే నివాసాలు ఉండడంతో వాటిని మినహాయించింది. క్రీడామైదానం అందుబాటులోకి రావడంతో శాస్త్రిపురం కాలనీవాసులు ఊపిరి పీల్చుకున్నారు. హైడ్రాకు ఫిర్యాదు చేయగానే చర్యలు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆక్రమణలు అడ్డుకుంటే భయపెట్టారని.. హైడ్రా రావడంతో క్రీడాస్థలం కాపాడుకోగలిగామని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్ల పోరాటం ఫలించిందని సంతోషం వ్యక్తం చేశారు. ఇక్కడ కబ్జా చేసిన వాళ్లు సామాన్యులు కాదని.. అడ్డుకున్నవాళ్లను బెదిరించారని తెలిపారు.

# 2025-26 ఆర్థిక సంవత్సరంలో అత్తాపూర్ సర్కిల్‌లో రూ.40.14 కోట్ల ఆస్తిపన్ను వసూలు

**బుద్వేల్, ఏప్రిల్ 1 (నమస్తే ఉదయం)**

అత్తాపూర్ సర్కిల్ పరిధిలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఆస్తిపన్ను రూ.44.26 కోట్లు వసూలు అయ్యింది. గత ఆర్థిక సంవత్సరం లో రూ.40.14 కోట్లు వసూలు చేయగా ఈ సంవత్సరం 10శాతం పెరుగుదల ఉందని డిప్యూటీ కమిషనర్ వి సమ్మయ్య తెలి పారు. మార్చి 31వ తేదీన ఒక్క రోజే రూ.3.54 కోట్ల ఆస్తిపన్ను వసూలు అయ్యిందన్నారు. ఆస్తిపన్ను చెల్లించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు. 2026-27 లో ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఏప్రిల్ 30వ తేదీ వరకు ప్రభుత్వం 5శాతం రాయితీ కల్పించిందన్నారు. ఈ రాయితీ ప్రస్తుత సం వత్సరానికి సంబందించిన చెల్లింపుదారులకే వర్తిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

**రాజేంద్రనగర్ సర్కిల్ లో రూ 37.40 కోట్లు వసూలు**

రాజేంద్రనగర్ సర్కిల్ లో 2025- 26 ఆర్థిక సంవత్సరానికి గాను రూ 37.40 కోట్ల ఆస్తి పన్ను వసూలు చేసినట్లు రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి సురేందర్ రెడ్డి తెలిపారు. గత సంవత్సరం రూ 35 కోట్లు వసూలు చేసినట్లు తెలిపారు. గత సంవత్సరం తో పోలిస్తే ఈ ఏడాది రూ.2.40 కోట్లు అధికంగా వసూలు చేసినట్లు తెలిపారు. దీన్ని బట్టి 7 శాతం అధికంగా వసూలు చేసినట్లు తెలిపారు

# బుద్వేల్ ఈస్టర్ హిల్స్‌ను క్రైస్తవులకు కేటాయించాలి






స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కలిసి వినతి పత్రం అందచేస్తున్న బుద్వేల్ ప్రజలు.. బుద్వేల్ ప్రజలతో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ను కలసి న మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం... బుద్వేల్ ఈస్టర్ హిల్స్ వద్ద మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం

**బుద్వేల్, ఏప్రిల్ 1 (నమస్తే ఉదయం)**

బుద్వేల్ ఈస్టర్ హిల్స్ ప్రాంతాన్ని క్రైస్తవుల ప్రార్థనల కోసం వదిలిపెట్టాలని లేని పక్షంలో ఎంతటి పోరాటానికైన వెనుకాడేది లేదని మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం హెచ్చరించారు. బుధవారం ఆయన బుద్వేల్ ఈస్టర్ హిల్స్ ప్రాంతాన్ని సందర్శించారు. తాను పుట్టి పెరిగింది బుద్వేల్ లోనే అని తన చిన్న తనం నుంచి క్రైస్తవులు ఈస్టర్ పండుగ రోజు ఈ ప్రాంతంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తు వస్తున్నారని గుర్తు చేశారు. ఈ మధ్య కాలంలో ప్రతి ఆదివారం ప్రార్థనలు జరుగుతున్నాయన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఈ భూములు మావని, మేమిస్తేనే వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పడిందని గుర్తు చేశారు. విశ్వవిద్యాలయం భూములలో ఐదు దేవాలయాలు ఉన్నాయని, ఒక మసీదు ఉందన్నారు. వాటికి లేని అడ్డంకులు క్రైస్తవులు ప్రార్థనలు చేసుకునే ఈస్టర్ హిల్స్ కు ఎందుకు అని ప్రశ్నించారు. ఈ విషయమై వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్ లతో ఆయన ఫోన్ లో మాట్లాడారు. ఈస్టర్ హిల్స్ వద్ద గేటు పెట్టకుండ చూడాలన్నారు. అనంతరం ఆయన స్థానికులతో కలసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ ప్రకాశ్ గౌడ్ ను కలసి ఈస్టర్ హిల్స్ పరిరక్షణ కోసం సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ కూడా వైస్ చాన్సలర్ జానయ్య కు ఫోన్ చేసి గేటు పెట్టవద్దని సూచించారు.

**స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కలసిన క్రైస్తవులు, వివిధ పార్టీల నాయకులు :**

50 సంవత్సరాలుగా బుద్వేల్ ఈస్టర్ హిల్స్ వద్ద క్రైస్తవులు ఈస్టర్ ఆరాధనలు జరుపుతు వస్తున్నారని, అక్కడ వెయ్యి గజాల స్థలాన్ని క్రైస్తవుల కోసం కేటాయించేటట్లు చొరవ తీసుకోవాలని బుద్వేల్ పరిసర బస్తీల ప్రజలు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కలసి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు ఫహీమ్ ఖురేషి సూచన మేరకు బుద్వేల్ కు చెందిన ప్రజలు రాజేంద్రనగర్ డీసీపీ ని కలిసి తమకు సహకరించాలని కోరారు. బుధవారం ప్రజా ప్రతినిధులను కలసి ఈస్టర్ హిల్స్ పరిరక్షణ కోసం పనిచేసిన వారిలో బుద్వేల్ కు చెందిన కెఎన్ దేవదాసు, రెవరెండ్ జైలు, రెవరెండ్ సుకుమార్. వివిధ పార్టీల నాయకులు మహ్మద్ ముర్తుజా అలీ, వీపీ లలిత్, వనం నర్సింహ్మా, మాదిగ, పి. జీవన్ దాస్, రగడంపల్లి శ్రావణ్, పలుగుచెరువు మహేశ్, కోరని ప్రసాద్, కె ఎస్ దయానంద్, నందిగామ నర్సింహ, అనుమూల జాన్ పాల్ , కోరని వరప్రసాద్, జాన్ ప్రవీణ్, కెఎన్ నవీన్. జి ప్రశాంత్, జేమ్స్, కె శంకర్ రావు , బండ్లగూడెం ప్రసాద్, రాజేంద్రనగర్ పాస్టర్స్ పెలోషిప్ గవర్నింగ్ బాడీ సభ్యులు రెవరెండ్ కె సుందర్ పాల్, పెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్, ప్రధాన కార్యదర్శి పాస్టర్ ప్రణీత్ బాబు , కోశాధికారి పాస్టర్ బట్టు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ కె వరప్రసాద్ రెడ్డి ని కలసి ఆహ్వానం అందజేస్తున్న హిందూ సమ్మేళనం నిర్వహణ కమిటీ సభ్యులు

# హిందు సమ్మేళనానికి రండి

**బుద్వేల్, ఏప్రిల్ 1 (నమస్తే ఉదయం)**

ఈ నెల 4వ తేదీన సాయంత్రం 5 గంటలకు రాజేంద్రనగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం (హరిహర క్షేత్రం) ఆవరణలో నిర్వహించనున్న హిందు సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని కోరుతు కమిటీ ప్రతినిధులు శాంతా బయోటెక్ ఎండీ డాక్టర్ కె వర ప్రసాద్ రెడ్డికి ఆహ్వానం అందజేశారు. రాజేంద్రనగర్ లో పెద్ద ఎత్తున హింధు సమ్మేళనాన్ని నిర్వహించి సనాతన ధర్మ పరిరక్షణ కోసం ప్రజలను చైతన్యం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతనిధులు బ్రాహ్మణపల్లి బాల్ రాజ్, డాక్టర్ సుల్తాన్ అమరేందర్, వేముల రామక్రిష్ణ, ఈ శ్రీకాంత్, కమల్ తదితరులు ఉన్నారు.




బుద్వేల్ అరుంధతి సంక్షేమ సంఘం లో ఏర్పాటు చేసిన హోమియో వైద్య శిబిరం

# హోమియో వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలి


**బుద్వేల్, ఏప్రిల్ 1 (నమస్తే ఉదయం)**

మదుమేహం, ఉబకాయం, రక్తపోటు నివారణకు అహారపు అలవాటు, రోజు వారి వ్యాయమం ముఖ్యమని జిమ్స్ హాస్పిటల్ హోమియోపతి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సురేఖ అన్నారు. బుద్వేల్ అరుంధతి వెల్ఫేర్ అసోసియేషన్ లో బుధవారం జిమ్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. హోమియోపతి వారోత్సవాలలో బాగంగా ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ప్రతి బుధవారం బుద్వేల్ అరుందతి సంక్షేమ సంఘం భవనం లో హోమియో పతి డాక్టర్ల చే ఉచిత ఆరోగ్య శిభిరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పీజీ స్కాలర్స్, ఇంటర్న్ బీహెచ్ఎంఎస్ విద్యార్థులు రోగులకు పరీక్షలు చేసి మం దులను అందజేశారు. తక్కువ ఉప్పు, తక్కువ చక్కర తీసుకోవడం మంచిదన్నారు. ఆకుకూరలు, చక్కరలేని పండ్లు తీసుకోవడం మంచిదన్నారు.

పోలీసులు అరెస్ట్ చేసిన యువకులు

# డీసీఎం డ్రైవర్‌ను అకారణంగా బెదిరించి సెల్ ఫోన్ లాక్కున ఇద్దరు యువకుల అరెస్ట్

**బుద్వేల్, ఏప్రిల్ 1 (నమస్తే ఉదయం) :**



లారీ ఆపి రూ.20వేలు డిమాండ్ చేసి అవి ఇవ్వకపోవడంతో సెల్ఫోన్ లాక్కెళ్లిన తాడ్బంద్ కు చెందిన ఇద్దరు యువకులను అత్తాపూర్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఈ విదంగా ఉన్నాయి.... శం షాబాద్ మధురానగర్ కు చెందిన వినోద్ కోల్ అనే లారీ డ్రైవర్ మార్చి 31న సాయంత్రం 6 గంటలకు డీసీఎం ను నడుపుతు బాలానగర్ నుంచి శంషాబాద్ కు వెళుతున్నాడు. ఆ సమయంలో పిల్లర్ నెంబర్ 173 వద్ద ఏపీ12పీ 0093 మోటార్ సైకిల్ పై వచ్చిన ఇద్దరు యువకులు తమ ద్విచక్ర వాహనానికి నీ డీసీఎం తగిలిందని చెప్పి రూ.20వేలు డిమాండ్ చేశారు. అవి ఇవ్వకపోవడంతో సెల్ఫోన్ లాక్కొని వెళ్లి పోయారు. డీసీఎం డ్రైవర్ వినోద్ కోల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న అత్తాపూర్ పోలీసులు కాలాపత్తర్ తాడ్బంద్ కు చెందిన మహ్మద్ సాహిల్ (2), మహ్మద్ అమానుద్దీన్ అలియాస్ మహ్మద్ షకీల్ (22) లను బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

# భగీరథ' నల్లాలకు ఆన్‌ఆఫ్‌లు కరువు

**గద్వాల, ఏప్రిల్ 1 (నమస్తే ఉదయం)**



వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీళ్లు

మల్దకల్ మండల పరిధిలో తాటికుంట గ్రామంలో మిషన్‌భగీరథ నల్లాకు ట్యాప్ పెట్టకుండానే అధికారులు వదిలేయడంతో నల్లా నుంచి నీరు వృథాగా పోతుంది. ఉదయం, రాత్రి తేడా లేకుండా తాగునీరు నేల పాలవుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నీరు మురుగు కాలువల గుండా ప్రవహించి పొలాల్లో చేరి నిండుతున్నాయని చెబుతున్నారు. సంబంధిత అధికారులకు విషయం తెలిసినా అటు వైపుగా కన్నెత్తి చూడడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికై నా అధికారులు నల్లా కనెక్షన్లకు ఆన్‌ఆఫ్‌లను వెంటనే అమర్చి నీటి వృథాను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కొరత రానివ్వొద్దు





అలంపూర్ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో విఘ్నేశ్వరుడికి పూజలు చేస్తున్న కలెక్టర్ రిజ్వాన్ ... ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ రిజ్వాన్ ...



జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న కలెక్టర్ రిజ్వాన్

### కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

### ప్రముఖ పుణ్యక్షేత్రాలను దర్శించిన కలెక్టర్

### రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి: కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 1 ( నమస్తే ఉదయం)**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఇసుక కొరత లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ అలంపూర్ తహసిల్దార్ కార్యాలయంలో పలువురు అధికారులతో సమావేశమై మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునేందుకు లబ్ధిదారులు అధిక ధరలు చెల్లించి ప్రైవేట్ వ్యక్తుల నుంచి ఇసుక కొనుగోలు చేయవద్దని, ప్రభుత్వం నుంచి నిబంధనల ప్రకారం కొనుగోలు చేసేలా సంబంధిత అధికారులు లబ్ధిదారులకు సహకరించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం కావాలని, ప్రభుత్వ లక్ష్యం మేరకు నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. సెన్సస్ పై ఇప్పటికే జిల్లాలో కార్యకలాపాలు మొదలయ్యాయని, సంబంధిత అధికారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ముందుకెళ్లాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తహసిల్దార్



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తిని అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ రిజ్వాన్

కార్యాలయంలో రికార్డు గది, ఇతర పలు విభాగాలను పరిశీలించారు. అనంతరం అలంపూర్ మున్సిపల్ కార్మికులు తమకు పెండింగ్ లో ఉన్న జీతాలను ఇప్పించాలని కలెక్టర్ ను కోరారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అలంపూర్ లోని నిర్మాణంలో ఉన్న పలు ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు.అనంతరం కలెక్టర్ అలంపూర్ లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వార్డులో తిరుగుతూ పలువురు రోగులు, సహాయకులతో మాట్లాడారు. ఫార్మసీ, ఎక్స్రే, డయాలసిస్ యూనిట్, తదితర విభాగాలను పరిశీలించారు. హాజరు రిజిస్టర్ తో పాటు పలు రికార్డులను పరిశీలించారు. ఓపిల సంఖ్య పెరగాలని, సబ్ సెంటర్స్ నుంచి రోగులను రెఫర్ చేయాల్సి వస్తే ప్రభుత్వ ఆసుపత్రులకే పంపించేలా ఆదేశాలు జారీ చేయాలన్నారు. టాయిలెట్స్ ను శుభ్రంగా ఉంచాలని, ఆసుపత్రిలో అనవసరమైన ఫర్నిచర్ తొలగించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అలంపూర్ ఆలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి దీప్తి, ఇతర అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. బాల బ్రహ్మేశ్వర స్వామి, జోగులాంబ అమ్మవారిని కలెక్టర్ దర్శించుకునీ ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామి, అమ్మవార్ల ప్రసాదాలను కలెక్టర్ కు అందజేసి శేష వస్త్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు అలంపూర్ దేవాలయాల విశిష్టతను కలెక్టర్ కు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... అలంపూర్ ఆలయాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, మొక్కలను పెద్ద ఎత్తున పెంచి పచ్చదనానికి ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో అలంపూర్ మండల ప్రత్యేక అధికారి విమల, తహసిల్దారు ప్రభాకర్, ఎంపీడీవో పద్మావతి, మున్సిపల్ కమిషనర్ శంకర్, ఇతర అధికారులు, తదితరులున్నారు.



## మాజీ సీఎం జగన్‌ను కలిసిన యువ నాయకులు

**గద్వాల, ఏప్రిల్ 1(నమస్తే ఉదయం)**

ఏపీ మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డిని తాడేపల్లిలోని ఆయన నివాసంలో బుధవారం కేటిదొడ్డి మండలం యువనాయకులు అశోక్ మర్యాదపూర్వకంగా కలిశారు.



## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి: డాక్టర్ వెంకటరాజు

**గద్వాల,ఏప్రిల్ 1 (నమస్తే ఉదయం)**

పశు పోషకులు తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని ధరూర్ గ్రామ సర్పంచ్ డీఅర్ విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం ధరూర్ మండల కేంద్రంలో పశువైద్య అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. మండల పశు వైద్యాధికారి డాక్టర్ వెంకటరాజు మాట్లాడుతూ గాలికుంటూ వ్యాధి వచ్చిన పశువుల నోటిలో,గిట్టల మధ్యలో పుండ్లు కావటం చొంగ కారటం, పశువు మేత తినకపోవటం, జ్వరం ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తాయి అని అన్నారు.పశువుల్లో గాలికుంటు వ్యాధి సోకితే పాల ఉత్పత్తి తగ్గుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా 58 గో జాతి పశువులకు మరియు 53 గేదెలకు గాలి కుంటూ వ్యాధి నివారణ టీకాలు వేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పశు పోషకులు, పశు వైద్య సిబ్బంది రషీద్, పవన్ పాల్గొన్నారు.

## గద్వాలలో చికెన్ షాపులు బంద్...

**గద్వాల, ఏప్రిల్ 1 (నమస్తే ఉదయం)**




రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 1వ తేదీ నుంచి తెలంగాణ రాష్ట్రంలో చికెన్ షాపుల బంద్ ఓనర్స్ అసోసియేషన్ పిలుపునిచ్చిన నేపథ్యంలో జిల్లా చికెన్ షాప్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గద్వాల జిల్లా కేంద్రంలో చికెన్ షాపులను బంద్ చేసి ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా యజమానులు మాట్లాడుతూ...పౌల్ట్రీ కంపెనీలు తమకు ఇచ్చే కమీషన్ మార్జిన్ను తగ్గించడం వల్ల తీవ్ర నష్టాలు వస్తున్నాయని చికెన్ షాపుల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో 1.8 గా ఉన్న మార్జిన్ను ప్రస్తుతం 1.5కి తగ్గించడమే ఈ బంద్కు ప్రధాన కారణమని వారు పేర్కొన్నారు.తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఈ బంద్ కార్యక్రమం చేపట్టినట్లు జిల్లా వ్యాప్తంగా ఉన్న చికెన్ షాపుల యజమానులందరూ ఈ బంద్లో పాల్గొని, దీనిని విజయవంతం చేయాలని అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. మార్జిన్ పెంపుపై పౌలీ కంపెనీలు స్పందించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. అలాగే అసోసియేషన్ నిర్ణయాన్ని కాదని షాపులు తెరిచే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. అనంతరం హైదరబాద్ లో జరిగే ధర్నాకు షాప్స్ యజమానులు తరలివెళ్లారు.

## ఆస్తి పన్నుపై ఎర్లీ బర్డ్ ఆఫర్..

### ఏప్రిల్ నెలాఖరులోగా చెల్లిస్తే 5 శాతం రాయితీ..

### -అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమయ్య

గ్రేటర్ హైదరాబాద్ పరిధి లోని ఆస్తిపన్ను చెల్లింపుదారులకు జీహెచ్ఎంసీ బంపర్ ఆఫర్ ప్రకటించింది.ఏటా అమలు చేసే ఎర్లీ బర్డ్ పథకానికి మళ్లీ తెరతీసింది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2026 27కి సంబంధించిన ఆస్తిపన్నును ముందుగానే చెల్లించే వారికి 5శాతం రాయితీ ప్రకటించడం జరిగిందని ఇస్తున్నట్లు అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సోమయ్య తెలిపారు.సర్కిల్ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఒక ప్రకటనలో ఆయన పిలుపునిచ్చారు.ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన ఏప్రిల్ నెలలో ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లించే వారికి మాత్రమే ఈ ఎర్లీ బర్డ్ పథకం వర్తిస్తుందని వెల్లడించారు.ఏప్రిల్ 1నుంచి నెలాఖరులోపు మొత్తం ఆస్తి పన్నును ఏకమొత్తంగా ముందుగానే చెల్లించిన వారికి ఆ పన్నుపై 5శాతం రాయితీ లభించనుంది.ప్రజలు,వ్యాపారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సకాలంలో పన్నులు చెల్లించి సర్కిల్ అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఆస్తి పన్ను చెల్లించిన అత్తాపూర్ సర్కిల్ ప్రజలందరికీ,అలాగే వసూళ్లలో సహకరించిన సర్కిల్ ఏఎంసీలు,టీఐలు,బీసీలు మరియు ఇతర సిబ్బందిని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సోమయ్య అభినందించారు.



మాణిక్యమ్మ కాలనీ బస్తీ దవాఖాన లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం

## మాణిక్యమ్మ కాలనీ బస్తీ దవాఖానలో ఉచిత ఆరోగ్య శిభిరం

**బుద్వేల్, ఏప్రిల్ 1 (నమస్తే ఉదయం)**



ఉచిత వైద్య శిబిరం

రాజేంద్రనగర్ మాణిక్యమ్మ బస్తీ దవాఖాన ఆవరణలో బుధవారం ఆరోగ్యశిబిరం నిర్వహించారు. నాన్ కమ్యూనికేబుల్ డిసీసెస్, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహిం చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 99రోజుల ప్రజా పాలన, పట్టణ ప్రణాళిక కార్యక్రమ ంలో బాగంగా ఈ ఉచిత ఆరోగ్య శిభిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని డాక్టర్ చేతన్, డాక్టర్ వినీత్ తెలిపారు. 250 ప్రజలకు వివిధ రకాల పరీక్షలు చేసి మందులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రజలకు ఇంటి వద్దకే వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో బస్తీ దవఖాన లు పనిచేస్తున్నాయన్నారు. రం గారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణీ డాక్టర్ లలితాదేవి ఆదేశాల మేరకు మైలార్దేవుపల్లి, శివరాం పల్లి ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్ల పర్యవేక్షణలో ఈ ఆరోగ్య శిభిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాజేశ్ కన్న, ఎంపీహెచ్ఎ లు ఎం అండాలు, ఎం అన్మత, ఆశా వర్కర్లు టి మీనా, ఈ మీనా లతో పాటు మహిళా కాంగ్రెస్ నాయకురాలు దుంబాల ఝాన్సీరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఉచిత వైద్య శిబిరం కోసం దుంబాల ఝాన్సీ రెడ్డి తన సొంత ఖర్చులతో టెంట్ వేయించారు.

## మల్దకల్ తహశీల్దార్‌కు మెమోలు జారీ

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 1(నమస్తే ఉదయం)**




తహశీల్దార్ కార్యాలయ పర్యవేక్షణలో విఫలమయ్యారని మల్దకల్ తహశీల్దార్‌కు మెమోలు జారీ చేయడంతో పాటు జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న ఉద్యోగి తన విధుల పట్ల నిర్లక్ష్యం వహించడంతో పాటు క్రమశిక్షా రాహిత్యానికి పాల్పడినందుకు గాను జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ షోకాజ్ నోటీసులు మంగళవారం అందించారు. మల్దకల్ మండల తహశీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న దర్వేష్ బాబ తన విధు పట్ల నిర్లక్ష్యం వహించడంతో పాటు కార్యాలయానికి సక్రమంగా హాజరుకాకపోవడం, కేటాయించిన పనులను సకాలంలో పూర్తి చేయకపోవడమే కాకుండా, తన పరిధిలో లేని ఇతర పనుల్లో నిమగ్నమవుతున్నట్లు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదులు అందాయి. దీనివల్ల కార్యాలయ పనితీరు దెబ్బతినడమే కాకుండా, ముఖ్యంగా విద్యార్థులు మరియు సమయానికి సేవలు పొందాల్సిన పౌరులకు తీవ్ర అసౌకర్యం కలిగినట్లు అధికారులు గుర్తించారు. గతంలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగి కార్యాలయానికి సమయపాలన పాటించడం లేదంటూ, దీనికి తోడు తహసీల్దారు ఝాన్సీ కారును జూనియర్ అసిస్టెంట్ డ్రైవింగ్ చేసుకుంటూ వస్తున్నారని ఆరోపిస్తూ సోషల్‌మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో గతంలో ఇచ్చిన షోకాజ్ నోటీసులకు సరైన సమాధానం ఇవ్వకపోవడంతో జిల్లా ఉన్నతాధికారులు మంగళవారం మరోసారి షోకాజ్ నోటీసులు జారీ చేసి హెచ్చరించారు.తహశీల్దార్ ఝాన్సి రాణి కార్యలయం పర్యవేక్షణలో విఫలమయ్యారని మెమోలు జారీ చేశారు. కార్యాలయంలో క్రమశిక్షణ లేకపోవడం, సిబ్బంది హాజరులో అక్రమాలు మరియు ప్రభుత్వ ఉద్యోగులను వారికి కేటాయించిన విధులు కాకుండా ఇతర పనులకు మళ్లించడం వంటి తీవ్రమైన పరిపాలనా పరమైన లోపాలను అధికారులు గుర్తించారు. దీనివల్ల ప్రభుత్వ కార్యాలయ పనితీరు దెబ్బతినడమే కాకుండా, అత్యవసర సేవల కోసం వచ్చే సామాన్య ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అధికారులు స్పష్టం చేశారు.



## యాంత్రిక వ్యవసాయం ద్వారా రైతులకు అధిక లాభాలు

### రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం రాయితీ పై యంత్రాల పంపిణీ కార్యక్రమం హాజరైన ఎమ్మెల్యే

**గద్వాల ప్రతినిధి, ఏప్రిల్1(నమస్తే ఉదయం)**


యాంత్రిక వ్యవసాయం ద్వారా రైతులకు అధిక లాభాలు.. రైతులు ఆధునిక యంత్రాల ద్వారా విషయం చేస్తే అధిక లాభాలు రావచ్చునని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. గద్వాల నియోజకవర్గ పరిధిలోని రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం--2025-26 కింద 50 శాతం రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలను బుధవారం గద్వాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అర్హులైన 16 మంది లబ్దిదారులకు పంపిణి చేశారు.గట్టు మండలంలో 14 మంది రైతులకు, గద్వాల మండలంలో ఇద్దరు లబ్దిదారులైన రైతులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా వ్యవసాయ యాంత్ర పరికరలాను. పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ ద్వారా రైతులపై శ్రమ భారం తగ్గడంతో పాటు సాగు ఖర్చులు తగ్గి దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. రైతుల ఆదాయం పెంచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకే రాయితీలతో ఆధునిక యంత్రాలను రైతులకు అందుబాటులోకి తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హన్మంతు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప, ఏడీఏ సంగీత లక్ష్మీ, గట్టు, గద్వాల, ధరూర్ ,కేటిదొడ్డి మండలాల వ్యవసాయ అధికారులు, మాజీ జెడ్పీ చైర్మన్ బండారు భాస్కర్, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, సర్పంచులు శివ , పవన్ కుమార్ రెడ్డి, విజేయులు నాయకులు ఉరుకుంద, రామయ్య శెట్టి, యుగేందర్ గౌడ్, గోవిందు, శేఖర్ రెడ్డి తిమ్మారెడ్డి, శేఖర్ రెడ్డి, సిల్వర్ రోటవేటర్ డిస్ట్రిబ్యూటర్ దేవేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అత్తాపూర్ సర్కిల్ 2025-26 ఆర్థిక సంవత్సరంలో 44.26 కోట్ల వసూలు

### డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య

### గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 4.12 కోట్లు ఎక్కువ

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 01(నమస్తే ఉదయం)**



2025-26 ఆర్థిక సంవత్సరంలో అత్తాపూర్ సర్కిల్-20 పరిధిలో రికార్డు స్థాయిలో ఆస్తి పన్ను వసూలు అయ్యింది.2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ.44.26 కోట్లు వసూలైనట్లు అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమయ్య వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 90శాతం వడ్డీ రాయితీ కారణంగా ప్రజలు,సంస్థలు భారీగా పన్నులు చెల్లించడంతో వసూళ్లు గణనీయంగా పెరిగాయి.గత ఆర్థిక సంవత్సరం 2024-25లో రూ.40.14 కోట్లు ప్రాపర్టీ ట్యాక్స్ వసూలు చేయడం జరిగింది.ఇది గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే రూ.4.12 కోట్లు ఎక్కువ.గత ఆర్థిక సంవత్సరంలో 40.14 కోట్లు ఆస్తి పన్ను వసూలు అయ్యాయి.సమన్వయంతో చేసిన కృషి ఫలితంగానే ఈ స్థాయి వసూళ్లు సాధ్యమయ్యాయని కమిషనర్ తెలిపారు.చివరి రోజు 31వ తేదీ మంగళవారం ఒక్క రోజే రూ.3.54 కోట్ల ఆస్తి పన్ను వసూళ్లు అయ్యాయి.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733